సంపుటి :02 సంచిక :137 పేజీలు :04

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శనివారం 19, జూలై 2025

## హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ ప్రమాణ స్వీకారం

తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా శుక్రవారం సాయంత్రం జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. సీజేతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.


– అక్షరదర్బార్, హైదరాబాద్



అట్టడుగు వర్గాల పిల్లల బాగోగుల కోసం తామంతా సంఘంగా ఏర్పడ్డామంటారు. సంఘటితంగా ఉండి విద్యార్థులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామంటూ వీధుల్లోకి వస్తారు. జనాన్ని కూడగడతారు. విద్యార్థుల హక్కుల కోసం ధర్నాలు చేస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులతో రాస్తారోకోలు చేస్తారు. ఫలానా వార్డెన్ వల్లే ఫలానా హాస్టల్ పిల్లలు గాడితప్పుతున్నారంటారు. హాస్టళ్ల గేట్లు బద్దలు కొడతారు. గొంతెత్తుతారు.. గళ మెత్తుతారు.. ఆగండాగండీ ! ఏంటి..? ఇదంతా చేసేది పిల్లల బాగోగుల కోసమే కదా.. అంటారు మీరు.. అవునా? అలా కాదండీ బాబూ! దాని వెనుక ఒక ఉద్దేశం ఉంది. అదంతా ఒక మాఫియా.. తడి గుడ్డలతో గొంతు కోసే మాఫియా..! అడిగినంత డబ్బు ముట్టజెప్పకపోతే ఎంతకైనా తెగించే ముఠా!

ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలన్నింటిలో ఆ మాఫియాదే హవా.. వారు చెప్పిందే వేదం.. వారి చేసేదే సత్యం.. ఏ వార్డెన్కు ఎక్కడ పోస్టింగ్ రావాలి.. ఏ అటెండర్ ఎక్కడ ఏ పని చేయాలన్నది ఈ మాఫియా నిర్దేశిస్తుంది. మాట వినకపోతే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ధర్నాలు, రాస్తారోకోలు చేయిస్తుంది. అవసరమైతే సదరు అధికారి, సిబ్బంది పోస్టింగ్ వూస్టింగ్ చేస్తుంది. ఆ మాఫియా ఆగడాలపై ఇక అక్షరదర్బార్ ప్రత్యేక కథనాలు.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి



- అడిగినంత డబ్బు ఇవ్వకుంటే ఇక ధర్నాలు, రాస్తారోకోలే !
- మాఫియా ఆగడాలపై ఇక అక్షరదర్బార్ వరుస కథనాలు

02




# మాఫియా ఫియర్ !

## సామాజకవర్గం పేరుతో అక్రమ సంఘాల దందా

- ఆశ్రమ పాఠశాలలే వారి టార్గెట్
- ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో ఇది బ్లాక్ మెయిలింగ్ ముఠా

వార్డెన్, అటెండర్, వంటవాడి పోస్టులను వీరే నిర్ణయిస్తారు.

### మహదేవపూర్ ఆసుపత్రికి

# పోస్ట్‌మార్టం జబ్బు !

**డబ్బు లిస్తేనే డెడ్ బాడీకి దిక్కు!**

## ఆసుపత్రిలో అవినీతికి అడ్డూ అదుపు లేదు!

మహదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో కనీస మానవత్వం కరువైంది. ఐదు మండలాల ప్రజలకు పెద్ద దిక్కుగా ఉండాల్సిన ఈ వైద్యశాల, ప్రస్తుతం అవినీతికి అడ్డాగా మారింది. మరణించిన తమ కుటుంబ సభ్యుల మృతదేహాలను తీసుకెళ్లాలంటే, పుట్టెడు దుఃఖంలో ఉన్న నిరుపేద కుటుంబాల నుంచి వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. పోస్ట్‌మార్టం చేయాలంటే పైసలివ్వాల్సిందేనని పట్టుబడుతున్న వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తీరుపై ప్రజలు భగ్గుమంటున్నారు. అడ్డూ అదుపు లేకుండా సాగుతున్న ఈ వసూళ్ల పర్వంపై ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదో అంతుబట్టడం లేదు.

– అక్షర దర్బార్, కాటారం

05




- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## అర్హులందరికీ రేషన్ కార్డులు

02



## 2026లో కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



04

# అర్హులందరికీ రేషన్ కార్డులు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ



రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు.

అక్షరదర్బార్, రేగొండ: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం గోరి కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం సంవత్సరం కాలంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు, కార్డుల్లో నూతన పేర్లు జత చేయడం చేపట్టినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 5967 నూతన రేషన్ కార్డులు, 10349 అదనపు కుటుంబ సభ్యులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

ఈ కార్డులు మంజూరుతో 33,017 మంది సభ్యులు లబ్ధి పొందుతున్నారని, అదనంగా 200 మెట్రిక్ టన్నులు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులు జారీ, కుటుంబ సభ్యులు నమోదు చేయు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇంకనూ అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ చరిత్రలో ఎన్నడు లేని విధంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు జారీ చేయడం ప్రతి పేద కుటుంబానికి ఎంతో అవసరమని, వీటి ద్వారా వివిధ రకాలైన ధ్రువీకరణ పత్రాలు జారీ, ఉచిత వైద్య సేవలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 8993 నూతన రేషన్ కార్డులు, 14949 మంది అదనపు కుటుంబ సభ్యులు నమోదు జరిగిందని తెలిపారు. ఈ మంజూరు ద్వారా 48,524 మంది సభ్యులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇందుకు గాను మొత్తం 300 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి 6 కిలోలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హత మేరకు కార్డులు మంజూరు జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాపాలన, మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసిన వారందరికీ సమగ్ర విచారణ అనంతరం రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులు ప్రజలకు చాలా ఉపయోగకరమని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఎంపిడిఓ రాం ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.



# మాఫియా ఫియర్!

## సామాజకవర్గం పేరుతో అక్రమ సంఘాల దందా

- ఆశ్రమ పాఠశాలలే వారి టార్గెట్
- ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో ఇది బ్లాక్ మెయిలింగ్ ముఠా
- వార్డెన్, అటెండర్, వంటవాడి పోస్టులను వీరే నిర్ణయిస్తారు..
- అడిగినంత డబ్బు ఇవ్వకుంటే ఇక ధర్నాలు, రాస్తారోకోలే !
- మాఫియా ఆగడాలపై ఇక అక్షరదర్బార్ వరుస కథనాలు

అట్టడుగు వర్గాల పిల్లల బాగోగుల కోసం తామంతా సంఘంగా ఏర్పడ్డామంటారు. సంఘటితంగా ఉండి విద్యార్థులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామంటూ వీధుల్లోకి వస్తారు. జనాన్ని కూడగడతారు. విద్యార్థుల హక్కుల కోసం ధర్నాలు చేస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులతో రాస్తారోకోలు చేస్తారు. ఫలానా వార్డెన్ వల్లే ఫలానా హాస్టల్ పిల్లలు గాడితప్పుతున్నారంటారు. హాస్టళ్ల గేట్లు బద్దలు కొడతారు. గొంతెత్తుతారు.. గళ మెత్తుతారు.. ఆగండాగండీ ! ఏంటి..? ఇదంతా చేసేది పిల్లల బాగోగుల కోసమే కదా.. అంటారు మీరు.. అవునా? అలా కాదండీ బాబూ! దాని వెనుక ఒక ఉద్దేశం ఉంది. అదంతా ఒక మాఫియా.. తడి గుడ్డలతో గొంతు కోసే మాఫియా..! అడిగినంత డబ్బు ముట్టజెప్పకపోతే ఎంతకైనా తెగించే ముఠా! ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలన్నింటిలో ఆ మాఫియాదే హవా.. వారు చెప్పిందే వేదం.. వారి చేసేదే సత్యం.. ఏ వార్డెన్కు ఎక్కడ పోస్టింగ్ రావాలి.. ఏ అటెండర్ ఎక్కడ ఏ పని చేయాలన్నది ఈ మాఫియా నిర్దేశిస్తుంది. మాట వినకపోతే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ధర్నాలు, రాస్తారోకోలు చేయిస్తుంది. అవసరమైతే సదరు అధికారి, సిబ్బంది పోస్టింగ్ వూస్టింగ్ చేస్తుంది. ఆ మాఫియా ఆగడాలపై ఇక అక్షరదర్బార్ ప్రత్యేక కథనాలు.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి




తాజాగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు చేసిన దాడులతో మాఫియా ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. సుమారు 15 మంది ఏసీబీ అధికారులు, సిబ్బంది బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పలు రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో పాఠశాల నిర్వహణలో అనేక అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. నాలుగు బృందాలుగా ఏర్పడి పాఠశాలపై మెరుపు దాడి చేశారు. సాయంత్రం వరకు కొనసాగిన ఈ తనిఖీలలో ఏసీబీతో పాటు విజిలెన్స్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, ఐటీడీఏ, లీగల్ మెట్రాలజీ, స్టేట్ ఆడిట్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అధికారులు ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

### వెలుగులోకి వచ్చిన ఆశ్చర్యకర విషయాలు

అధికారుల తనిఖీల్లో ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థినుల ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ హాజరులో భారీ తేడాలు ఉన్నట్లు గుర్తించారు. అంతేకాకుండా, హాస్టల్ హాజరు, పాఠశాల హాజరు మధ్య కూడా స్పష్టమైన వ్యత్యాసాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పాఠశాల నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను సీజ్ చేశారు. ఆహార పదార్థాల నిల్వలోనూ తేడాలు ఉన్నట్లు సమాచారం. విద్యార్థినులకు అందాల్సిన కాస్మోటిక్ ఛార్జీలు కూడా అందడం లేదని అధికారులు గుర్తించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రత లేకుండా అస్తవ్యస్తంగా ఉన్నాయని కూడా తనిఖీ బృందం పేర్కొంది.

### వార్డెన్‌పై విచారణ

ప్రస్తుత హాస్టల్ వార్డెన్ పులి పద్మను అధికారులు విచారిస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన వార్డెన్ అనితను డిప్యూటేషన్‌పై బదిలీ చేసినట్లు తెలుస్తోంది. గత ఆరు నెలల కాలంగా ఈ ఆశ్రమ బాలికల పాఠశాలపై పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలోనే ఏసీబీ అధికారులు ఈ దాడులు నిర్వహించినట్లు సమాచారం. అధికారులు ఇంకా అధికారికంగా ఎటువంటి వివరాలు వెల్లడించనప్పటికీ, అక్కడి ఉద్యోగుల సహకారంతో తెలుసుకున్న విషయాలివి. తదుపరి విచారణలో మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.



### వెనుక మాఫియా..

ఆశ్రమ పాఠశాలలో ఉంటున్న విద్యార్థుల కంటే, రికార్డుల్లో ఎక్కువ మంది ఉండటం, వార్డెన్లు విద్యార్థులకు తక్కువగా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వడం వెనుక మాఫియా ఒత్తిళ్లు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి. మాఫియా అడిగనంత డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో, ఆశ్రమ పాఠశాల సిబ్బంది, వార్డెన్లు ఇక విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే కాస్మోటిక్ చార్జీల్లో కోత విధిస్తున్నారు. విద్యార్థులకు అందించాల్సిన మౌలిక వసతులకు సంబంధించిన నిధులను దోచేసి మాఫియాకు కట్టబెడుతున్నారు. ఇది ఒక్క మహబూబాబాద్ జిల్లాలోని ఒక్క ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసిన అక్రమాలే. ఇలా జిల్లా మొత్తం ఇంకెన్నీ ఆగడాలు, అక్రమాలు ఉండాలి... వాటిపై అక్షరదర్బార్ తరువాయి కథనం త్వరలో.

# హాస్టల్ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## తరగతి గదులు, వసతుల పరిశీలన

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ పలివేల్పుల రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల (వరంగల్ వెస్ట్)ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఐదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులతో మాట్లాడారు. వెల్ నెస్ సెంటర్ తో పాటు కిచెన్, డైనింగ్ హాలును పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిలువ చేసిన బియ్యం, కూరగాయలు, ఇతర వంట పదార్థాలను కలెక్టర్ తనిఖీ చేశారు. వంట చేస్తున్న కార్మికులతోనూ కలెక్టర్ మాట్లాడారు. టాయిలెట్స్ బ్లాక్ తో పాటు పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు. ప్రొవిజన్స్ ఎక్కడి నుంచి వస్తాయని, ఎలా ఇండెంట్ నమోదు చేస్తారని కలెక్టర్ ఆరా తీశారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థినులకు ఏ విధంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో ఏర్పాటుచేసిన ఫోన్ సౌకర్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఐదో తరగతిలో చేరిన విద్యార్థినుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హాస్టల్ లోని సౌకర్యాలు, సదుపాయాలను గురించి ప్రిన్సిపల్ సుభాషిణి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ ప్రమాణ స్వీకారం

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా శుక్రవారం సాయంత్రం జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. సీజేతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# ‘బాలాజీ’లో ఘనంగా బోనాల సంబరాలు..



అక్షర దర్బార్, నర్సంపేట రూరల్ : నర్సంపేట డివిజన్ లోని బాలాజీ విద్యాసంస్థల్లో తెలంగాణ బోనాల సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి మహంకాళి, పోతరాజు వేషధారణలతో చూపరులను ఆకట్టుకునేలా బోనం ఎత్తుకొని ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంరగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో జరుపుకునే అతిపెద్ద హిందూ పండుగ బోనాలన్నారు. మహిళలు అమ్మవారికి బోనంతో పాటు చీర, గాజులు సమర్పిస్తారని, మాతృదేవతను ఎల్లమ్మ, పోచమ్మ, డెక్కలమ్మ, మారెమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, నూకాలమ్మ, పెదమ్మ వివిధ రూపాలలో అమ్మవారిని పూజిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఇంజనీరింగ్ కాలేజ్ అడ్మినిస్ట్రేటర్ సలేంద్ర సురేష్ బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ జ్యోతి, భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా మహిళ మృతి

అక్షర దర్బార్, నర్సంపేట : బావిలో పడి ఓ మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన నర్సంపేట పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..నర్సంపేట పట్టణంలోని వల్లభ నగర్ పరిధిలోగల వరమ్మ తోటలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమయింది. శనివారం ఉదయం బావిలో పడి తేలియాడుతున్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మహిళ వయసు దాదాపు 50 నుంచి 55సంవత్సరాలుగా ఉంటుందన్నారు. సదరు మహిళ ఆత్మహత్య చేసుకుందా..? ఎవరన్నా హత్య చేసి బావిలో వేసుంటారా..? లేదా మరేమన్నా కారణం ఉందా..? అని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు నర్సంపేట పట్టణ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని బావిలో నుండి మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సంపేట మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# యూరియా కోసం..క్యూ లైన్లో చెప్పులు..

- రైతుల అవస్థలు తీరేదెప్పుడు..?
- కాంగ్రెస్ పాలనలో కష్టాలు ప్రారంభం
- పట్టింపులేని అధికారులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతామంటున్న ప్రజలు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం రైతులు అవస్థ పడుతున్నారు. నిత్యం పీఏసీఎస్‌ల వద్ద పొద్దంతా క్యూ లైన్లో నిలబడలేని రైతన్నలు తమ చెప్పులను క్యూలో పెట్టాల్సిన దుస్థితి నెలకొన్నది. గత రోజులు మళ్లీ పునః ప్రారంభమైనట్లు రైతుల స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారు. మార్పు కోసం ప్రభుత్వాన్ని మార్చితే..పాలకులు, అధికారులు, ఆరుగాలం కష్టించి పనిచేసే రైతన్నలను మళ్లీ క్యూ లైన్ లో చెప్పులను పెట్టవలసిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి. మొగుళ్లపల్లి పీఏసీఎస్ ల వద్ద ప్రతిరోజు కనిపించే దృశ్యాలు పలువురుని ఆలోచింపజేస్తున్నాయి. యూరియా కోసం పడిగాపులు కాసిన పాలకులు అధికారులు వచ్చిన వారందరికీ యూరియా బస్తాలు సరిపడ ఇవ్వకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సి వస్తున్నది.

### యూరియా కష్టాలు తీరేదెప్పడు..?

రైతన్నలకు యూరియా కష్టాలు తీరేది ఎప్పుడు అని రేవంత్ సర్కార్ తీరుపై చిన్న సన్నకారు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా యూరియా కోసం తంటాలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇచ్చే రెండు బస్తాల కోసం కుటుంబ సభ్యులమంతా రోజంతా లైన్‌లో నిలబడాల్సి వస్తున్నదని వాపోయారు. మొగుళ్లపల్లి మండలంలోని ఒకరైతు విలేకరులతో మాట్లాడుతూ పట్టాదారు పాస్‌బుక్ ఉన్న రైతులకు మాత్రమే రెండు బస్తాల యూరియా ఇస్తున్నారని, అసైన్డ్ భూములు, కౌలు రైతులకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మరి కౌలు రైతుల పరిస్థితి ఏంటి అని అధికారులను నిలదీస్తున్నాడు. మార్పు కోసం ప్రభుత్వాన్ని మార్చితే.. మా జీవితాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కౌలు రైతులను కష్టపెడుతున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని ఆవేదన వ్యక్తం చేశాడు.

### మొగుళ్ళపల్లి పీఏసీఎస్ వద్ద చెప్పులతో నిరీక్షణ

మొగుళ్ళపల్లి మండలం పీఏసీఎస్ వద్ద ఉదయాన్నే రైతులు బారులుదీరారు. దాదాపు 16 గ్రామాలకు



చెందిన 250 మంది తరలివచ్చారు. ఒక్కొక్కరికి మూడు, నాలుగు బ్యాగులు అందజేశారు. దాదాపు 900లకుపైగా బస్తాలు అందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విరివిగా లభించిన యూరియా, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సరిపడా దొరకడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ గోడౌన్ల వద్దకు రైతులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. అధికారులు మాత్రం ప్రతి రెండు రోజులకు ఒకసారి ఒక లారీ చొప్పున రైతులకు పంపిణీ చేస్తున్నామని రైతులు అందరూ ఒకే సారి రావడం వలన క్యూ లైన్ ప్రాబ్లం వస్తుందని మెల్లిమెల్లిగా యూరియా కొరత తగ్గు ముఖం పడుతుందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని పీఏసీఎస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచిస్తున్నారు.

## శ్రీ వేద స్కూల్లో ఘనంగా బోనాలు



అక్షర దర్బార్, పరకాల : శాయంపేట మండలంలోని పెద్దకొడపాక గ్రామానికి చెందిన శ్రీ వేద పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం విజయ్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన తెలంగాణ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం విజయ్ మాట్లాడుతూ తెలంగాణలో ఆషాడ మాసంలో గ్రామ గ్రామాన బోనాల పండుగ నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు విద్యార్థులకు తెలివాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక, కీర్తి రెడ్డి, సౌందర్య, వేద, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో యూరియాకు కొరత లేదు..

- సాంప్రదాయ యూరియాకు బదులుగా నానో యూరియా వాడాలి..
- నడికూడ ఎంఏఓ జై సింగ్

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో 20 మెట్రిక్ టన్నులు, నడికూడ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో 2 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో కలదని నడికూడ మండల వ్యవసాయ అధికారి జై సింగ్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ యూరియా కావలసిన రైతులు ఆధార్, పట్టా పాస్ పుస్తకం సమర్పించి పొందగలరని తెలిపారు. రైతు సోదరులు సాంప్రదాయ యూరియాకు బదులుగా ద్రవ రూపంలో ఉండే నానో యూరియాను పత్తిలో పిచికారి చేయాలని తెలిపారు. నానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే ఎరువు. ఇది మొక్కలకు చాలా మొత్తంలో అవసరమైన పోషకాలను అందిస్తుంది. సాంప్రదాయ యూరియా (గ్రాన్యులర్ యూరియా)తో పోలిస్తే, నానో యూరియాతో అనేక లాభాలున్నాయని తెలిపారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగు గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగుచేయదలచిన మండలంలోని రైతు సోదరులు పూర్తి వివరాలకు సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జనగం ప్రదీప్, రైతులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతుల రాస్తారోకో..

- స్తంభించిన రవాణా, రంగంలోకి దిగిన పోలీసులు



అక్షర దర్బార్, మొగుళ్ళపల్లి : మొగుళ్లపల్లి మండలకేంద్రంలో శనివారం ప్రధాన కూడలి వద్ద రైతులు యూరియా కోసం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలు రైతులు విలేకరులతో మాట్లాడుతూ..సొసైటీల చుట్టూ తిరుగుతున్నా దొరకడం లేదని, బ్లాక్ లో అమ్మొద్దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతవారం రోజుల నుండి రైతులు యూరియా కోసం సొసైటీల చుట్టూ తిరుగుతున్నా దొరకడం లేదని యూరియా పంపిణీకి టోకెన్లు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు యూరియా కోసం రాస్తారోకో చేయడంతో ప్రధాన రహదారి స్తంభించిపోయింది. దీంతో మొగుళ్ళపల్లి పోలీసులు రంగంలోకి దిగి రైతులకు సర్ది చెప్పారు. ఈ సందర్భంగా పలువురు రైతులు విలేకరులతో తమ గోడును వెళ్లగక్కారు. సొసైటీలో యూరియా అందుబాటులో లేకపోవడంతో డీలర్ల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందనికొందరు రైతులు యూరియా కొరత కారణంగా పంటలు వేయలేకపోతున్నామని యూరియా కోసం గంటల తరబడి లైన్లలో వేచి ఉండాల్సి వస్తోందని రాష్ట్రంలో యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని కోరారు. రైతులు, మహిళలతో రాస్తారోకో చేపట్టి నిరసనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యూరియాను రైతులకు అందుబాటులో పెట్టాలని లేకుంటే తమ నిరసనను తీవ్రతరం చేస్తామని రైతులు హెచ్చరించారు.

## కాంగ్రెస్ మోసాలు ఎండగడుదాం..

### స్థానిక పోరులో గులాబీ జెండా ఎగరేద్దాం..

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా



అక్షర దర్బార్, పరకాల : వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూర్ మండలం ఆగ్రంపాడ్ గ్రామ శివారులోని జీఆర్ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు, దామెర మండలాల ముఖ్యకార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఆ పార్టీకి గుణపాఠం చెబుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, దామెర మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఫైర్

# కేటీఆర్ తీరు మార్చుకోకుంటే బుద్ధి చెబుతాం..



అక్షరదర్బార్, వరంగల్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అవమానకర రీతిలో మాట్లాడటాన్ని సహించబోమని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ భాష దివాళాకోరుతనంతో ఉన్నదని, భాష మార్చుకోవాలని, లేకుంటే సరైన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలకు కేటీఆర్ కుటుంబం లెక్కలేనన్ని వాగ్దానాలు చేసి, ఏ ఒక్కటీ సరిగా నెరవేర్చలేదని బండి దుయ్యబట్టారు. ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టిన కేటీఆర్ కుటుంబం తెలంగాణ వనరులను వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకున్నదని, ప్రజలను నిండా ముంచిందని విమర్శించారు. తెలంగాణ అమర వీరుల త్యాగాలకు ద్రోహం చేసిన కేటీఆర్ కుటుంబం.. తెలంగాణ ప్రజల కలలను, ఆశలను వమ్ము చేసిందని బండి స్పష్టం చేశారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించిన కేటీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. కేటీఆర్ కుటుంబం అవినీతి వల్లనే ఇవాళా తెలంగాణ రాష్ట్ర ఖజానా పూర్తిగా దివాళా తీసిందని సుధాకర్ అన్నారు. ఇదే సమయంలో దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రమంగా పట్టాలెక్కిస్తూ, ప్రగతి వైపు నడిపిస్తున్నారని, ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని బండి ప్రశంసించారు. ప్రజలు పూర్తిగా ఛీత్కరించినా కేటీఆర్ కు బుద్ధి రాలేదని, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటూ, ప్రజలను మభ్య పెడుతున్నారని బండి సుధాకర్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు పోలీసు వ్యవస్థను వాడుకున్న కేటీఆర్, ఇవాళ పోలీసులను బెదిరిస్తున్నాడని విమర్శించారు.



## చల్లగరిగ హైస్కూల్లో ఫుడ్ ఫెస్టివల్



అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం చల్లగరిగ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణి ఆధ్వర్యంలో ఆహార సంస్కృతిని పెంపొందించుటలో భాగంగా విద్యార్థులచే ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు వివిధ రకాల వంటకాలు తయారుచేసి ఎగ్జిబిషన్ లో ఉత్సాహంగా ప్రదర్శించారు. వివిధ ఋతువుల్లో వినియోగించుకునే న్యూట్రిషనల్ ఫుడ్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సైన్స్ విలువలతో గొప్పగా ప్రదర్శించడం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..పిల్లల్లో న్యూట్రిషన్ విలువలు పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. దీని నిర్వహణకు అతిగొప్పగా కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ఎమ్. ఝాన్సీ రాణిని అభినందించారు. కార్యక్రమంలో ఉత్తమ వంటకాలు తయారు చేసి ప్రదర్శించిన ఫుడ్ ఫెస్టివల్ విజేతలైన విద్యార్థులు వైశాలి, దివ్య గౌతమి, సాక్షిత, చందన, రసజ్ఞ లను బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ప్రధానోపాధ్యాయులు గోవింద సత్యనారాయణ, జి.వసంత, బి.శ్రీనివాస్ ఉన్నారు. కార్యక్రమంలో సీఆర్ పల్లి ప్రధానోపాధ్యాయులు శనిగరపు భద్రయ్య, ఉపాధ్యాయులు రహీం పాషా, సమ్మయ్య వసంత, లక్ష్మిపతి, స్వరూపారాణి, జ్యోతిర్లత, శ్రీదేవి, రజిత, శ్రీ పాల్, వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానిక' ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి..

- గల్లా సత్యనారాయణ పిలుపు

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం జూకల్ గ్రామంలోని బీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన శనివారం జిల్లాస్థాయి స్థానిక సంస్థ ల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు జిల్లా ప్రభారి గల్లా సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. పంచాయతీ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలని, అందుకోసం ప్రతి కార్యకర్త తన శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ బ్రహ్మాండమైన కుట్రలు చేస్తున్నదని వారు ఆరోపించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను పెంటగడుతూ బీజేపీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ ఫలాలను గ్రామాలకు వెళ్లి ప్రజలకు వివరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపన్న, చదువు రామచంద్రారెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి, రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రాయరాకుల మొగిలి, రాష్ట్ర నాయకులు బట్టు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, అసెంబ్లీ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, చిట్యాల మండల అధ్యక్షులు బుర్ర వెంకటేశు గౌడ్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, స్థానిక సంస్థల ప్రభారీలు, కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

ప్రజల నుంచి వినతుల స్వీకరణ

అక్షరదర్బార్, హనుమకొండ : ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం ఆమె హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశ పెడుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్క పేదవాడికి న్యాయం జరగలేదని తెచ్చుకున్న తెలంగాణఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల్లో నిరుపేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, నిరుపేదల కన్నీళ్లను తుడిచేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల కల సాకారం అవుతుందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యంగా వ్యవసాయం, విద్య, వైద్య రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే నిదర్శనమని మంత్రి అన్నారు. కొండా దంపతులు వరంగల్ తూర్పు ప్రజలకు ఎలాంటి ఆపద సమయంలోనైనా ఎల్లవే



ళలా అండగా ఉంటారని ఈ సందర్భంగా కొండా సురేఖ తెలిపారు.

# 2026లో కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

అక్షరదర్బార్, కాజీపేట : కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, 2026లో అక్కడ కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభమవుతుందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి శుక్రవారం హనుమకొండ జిల్లాలోని కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించారు. అయోధ్యపురం వద్ద ఉ యూనిట్ నిర్మాణ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ''కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ప్రధానమంత్రి మోదీ మంజూరు చేసిన ప్రాజెక్ట్. ఇది వరంగల్ ప్రజల చిరకాల కోరిక. త్వరలో ఇక్కడి నుంచి 150 లోకోమోటివ్‌లను ఎగుమతి చేస్తాం. భవిష్యత్తులో మెట్రో కోచ్‌ల తయారీ కూడా ఇక్కడే జరుగుతుంది'' అని తెలిపారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ – ''కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ 40 ఏళ్ల పోరాట ఫలితంగా సాకారమవుతోంది. రాష్ట్రంలో 40 రైల్వే



స్టేషన్లను ఆధునికీకరిస్తున్నాం. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు అవసరం. భూసేకరణ కోసం కొత్త ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాం'' అని తెలిపారు. రైల్వే శాఖ అధికారులు, బీజేపీ నేతలు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా..

- నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్

అక్షర దర్బార్, నల్లబెల్లి : అధికారం కోల్పోయి మతిస్థిమితం లేకుండా అవాకులు, చివాకులు పేల్చే బీఆర్ఎస్ నాయకులు నారక్కపేట గ్రామ అభివృద్ధిపై దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమవ్వాలని నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ డిమాండ్ చేశారు. శనివారం నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గ్రామపార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా వైనాల అశోక్ పాల్గొని మాట్లాడుతూ శుక్రవారం నారక్కపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మాటలు దొంగే, దొంగ..దొంగ..అన్నట్లు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కి అభివృద్ధిని తుంగలో తొక్కిందన్న మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ పై ఎమ్మెల్యే సహకారంతో ఎంపీపీ గద్దెనెక్కినా సారంగపాణికి కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయిగానీ, అర్హత గానీ లేదన్నారు. టీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమంలో గ్రామంలో ప్రతి కుల సంఘానికి భవన నిర్మాణం కట్టిస్తామని కొబ్బరి కాయలు కొట్టి వదిలేసినా సంగతి గ్రామస్తులకు గుర్తుందన్నారు. మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సీడీఎఫ్ నిధులతో పద్మశాలి సంఘానికి భవన నిర్మాణం నిర్మించి బోరు మోటర్ మహిళా సంఘం భవన నిర్మిస్తామని పెద్ది మూడుసార్లు కొబ్బరికాయలు కొట్టి ముగ్గు పోసి వదిలేసినా, మా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గెలిచిన వెంటనే భవన నిర్మాణం పనుల ప్రారంభించి నిర్మాణం పనులను పూర్తి చేసిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. మీ నాయకుడు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చెప్పి మంజూరు చేయకుండా మోసం చేయగా మా నాయకుడు దొంతి ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. గ్రామంలో పోచమ్మ గుడి వద్ద బోనాల పండుగ సందర్భంగా మహిళలు పడుతున్న ఇబ్బందులు చూసి గుడి చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం చేయించిన సంగతి మీకళ్ళ కి కనబడడం లేదా అన్నారు. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి వద్ద బోరు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేశామన్నారు.



మండల వ్యాప్తంగా పనులు సాగుతున్నాయన్నారు. మా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామనీ తెలిపారు. పంచాయతీ భవనం మంజూరు అయ్యిందని చెప్పి ఉన్న భవనాన్ని కూల్చివేయించిన చరిత్ర పెద్దిదన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఫ్రీ ప్రైమరీ పాఠశాల మంజూరు చేసి, గౌడ వృత్తి చేసుకునే కులస్తులకు కాటమయ్య రక్షణ కిట్లు అందించినమన్నారు. దళిత బంధు, బీసీ బంధు ఇస్తామని చెప్పి మోసం చేసింది మీరు కాదా ఆత్మ విమర్శ చేసుకోవాన్నారు. గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆనాడే మీకు బుద్ధి చెప్పిన సంగతి మర్చిపోకూడదు అన్నారు. సమావేశంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులు అడపరాజు, ప్రధాన కార్యదర్శి వక్కల యోగేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, మాజీ ఎంపీటీసీ గుండాల రాజ, కొమురయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ కోడూరు రాయ సాబ్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ పాక కుమారస్వామి, బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు అడిగిచెర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కుంచాల రాజు, చిందం కుమారస్వామి, మెరుగు మల్లయ్య, వైనాల మొగిలి, వైనాల సురేష్, ఇట్ట బోయిన కోటి, అడప సాంబమూర్తి, మట్టికే గోపాల్, గుండెకారి వినయ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### హుడల్ జిమ్ ను సందర్శించిన

# మిస్టర్ తెలంగాణ టైటిల్ విన్నర్..!

అక్షర దర్బార్, కాటారం : కాటారం మండలకేంద్రంలోని హుడల్ జిమ్ సెంటర్ ను శనివారం 2022 మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ టైటిల్ విన్నర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డికి హుడల్ జిమ్ నిర్వాహకులు ఏల్పుల శ్రీనివాస్, సాగర్ లు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి జిమ్ సెంటర్ లోని యువకులకు బాడీ బిల్డింగ్ పై అవగాహన కల్పిస్తూ, వెయిట్ లిఫ్టింగ్ మెలకువలు నేర్పుతూ, పలు సూచనలు అందించారు.



# బైక్ ని ఢీ కొన్న ఇసుక లారీ

## వ్యక్తికి తీవ్ర గాయాలు

అక్షర దర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం వ్యవసాయ శాఖ మార్కెట్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శంకరం పల్లి గ్రామానికి చెందిన పోత రమేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై కాటారం వైపు వెళ్తుండగా వెనక నుండి ఇసుక లారీ వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అదుపు తప్పి లారీ వెనక టైర్ కింద రమేష్ పడ్డాడు. ఈ ఘటనలో రమేష్ కాలు నుజ్జు నుజ్జు అయింది. రోడ్డుపై కొట్టుమిట్టాడుతుండగా వాహనదారులు గమనించి వెంటనే 108 కు సమాచారం ఇచ్చారు. దీంతో రమేష్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి తెలియాల్సి ఉంది.



## పదేళ్ల పాలనలో చేసిందేమీ లేదు

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు




అక్షర దర్బార్, శాయంపేట : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మండల కేంద్రానికి చేసిందేమీ లేదని, ప్రజల ఓట్లు దండుకుని అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆస్తులను కాపాడుకోవడం కోసమే పనిచేశారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ తీసుకొచ్చి ప్రజలకు అందుబాటులో ఉంచానని భూపాలపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతుబంధు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని కొనియాడారు. అర్హులైన పేదలందరికీ ఆహార భద్రత కార్డులు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ, శాయంపేట తహసీల్దార్ కే సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, చందం రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల చక్రపాణి, ఏరుకొండ శంకర్, కాంగ్రెస్ నాయకులు వలి హైదర్, ఐలయ్య, దుబాసి కృష్ణమూర్తి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షర దర్బార్, చిట్యాల : గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హత కలిగిన అందరికీ నూతనంగా రేషన్ కార్డులు అందించి ఆదుకున్నదని ఈ ఘనత రేవంత్ సర్కార్దని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. చిట్యాల మండలంలో కొత్త రేషన్ కార్డుల కోసం 1034 మంది దరఖాస్తు చేసుకోగా 746 మంది అర్హత కలిగిన వారికి కార్డులు అందించడం జరిగింది అని చెప్పారు. మరో రెండు వందల అరవై దరఖాస్తులను పరిశీలిస్తున్నారని మొత్తం మెంబర్ ఆడి దరఖాస్తులు 1747 రాగా 1597 అర్హత కలిగినవి ఉండగా 65 దరఖాస్తులను తీరస్కరించడం జరిగిందని మిగిలినవి విచారణలో ఉన్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి రామ్ నరసింహా రెడ్డి ఎమ్మార్వో ఇమామ్ బాబా గూట్ల తిరుపతి దొడ్డి కిష్టయ్య మధు వంశీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైసలిస్తేనే పోస్ట్ మార్టం..!

మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి అవినీతి జబ్బు

అంతా కుమ్మక్కై డబ్బులు గుంజుతున్న వైనం

పోస్ట్ మార్టం కోసం కుటుంబ సభ్యుల పడిగాపులు

పట్టించుకోవాలంటున్న ప్రజలు






అక్షరదర్బార్, కాటారం : ఐదు మండలాలకు పెద్ద దిక్కుగా ఉన్న మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు అవినీతి జబ్బు సోకింది. ఇక్కడ వసూళ్ల పర్వానికి అడ్డూ అదుపు లేకుండా పోయింది.అది పేదల పెద్దాసుపత్రి అయినప్పటికీ అందులో పని చేస్తున్న డాక్టర్లు పెద్ద మనసు చూపించడం లేదనే వాదన బలంగా వినిపిస్తోంది.పేద, ధనిక అనే తేడా లేకుండా కనీస మానవత్వం మరుస్తూ ధనార్జనే లక్ష్యంగా పనిచేస్తూ పీడిస్తున్నారు.కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఐదు మండలాలు ఉండగా ఆ మండలాల్లో అధిక శాతం అణగారిన వర్గాల ప్రజలే ఉండగా వారంతా వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తుంటారు. అయితే ఈ ప్రాంతంలో ఎవరైనా ప్రమాదవషాత్తు మరణిస్తే పోస్ట్ మార్టం కోసం మహదేవపూర్ సామాజిక వైద్యశాలకు తరలించి పోస్ట్ మార్టం చేయిస్తారు.కాగా భౌతిక కాయానికి సంబంధిత వైద్యులు పోస్ట్ మార్టం చేయాల్సింది ఉండగా పోస్టుమార్టం చేయాలంటే డబ్బులు ఇవ్వాల్సిందేనని పట్టు బడుతున్నారు. దీంతో పుట్టెడు దుఃఖంలో ఉండే మృతుడి తరుపు కుటుంబసభ్యులు అడిగినంత ముట్టజెప్పి కన్నీరు కారుస్తూ భౌతిక కాయాలను తీసుకెళ్లాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.ఇంతలా జరుగుతున్న సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో మాత్రం వెనుకాడుతున్నారు.

### ఐదు వేలు ఇస్తేనే పోస్ట్ మార్టం..!

గత నెల జూన్ 2వ తేదీనా కాటారం మండలంలోని గంగారాం గ్రామానికి చెందిన నీలాల బాలయ్య, మారుపాక మధునమ్మలు ఇంటి ముందు కూర్చుని ఉండగా కాళేశ్వరం నుండీ వస్తున్న ఓ కారు వారిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో వారు అక్కడికక్కడే మృతి చెందగా పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం వారి మృతదేహాలను మహాదేవపూర్ సామాజిక వైద్యశాల మార్చురీకి తరలించారు. అయితే అక్కడ విధుల్లో ఉన్న వైద్యురాలు పోస్ట్ మార్టం చేయాల్సింది ఉండగా పోస్ట్ మార్టం చేయాలంటే రూ. 5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మేం నిరుపేద దళితులమని తమ వద్ద అంత డబ్బులు ప్రస్తుతానికి లేవని ఎంతలా ప్రాధేయపడ్డారు. అయినా ఆ డాక్టర్ ససేమిరా అనడంతో రెండు శవాల ముందు వారి కుటుంబసభ్యులు అర్థరాత్రి అయ్యే దాకా పడిగాపులు కాచారు. దీంతో చేసేదేం లేక మృతుల తరుపు బంధువులు చందాలు వేసుకుని డాక్టర్ కు రూ. 5 వేలు, వార్డ్ బాయ్స్ కు రూ. 2 వేలు, ఫోటో గ్రాఫర్ కు రూ. 4 వేలతో మొత్తం రూ. 11 వేలు ముట్టజెప్పి మృతదేహాలను తీసుకెళ్లారు. అలాగే నిన్నటి శుక్రవారం రోజున మలహార్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన ఆకుల ఓదెలు అనే రైతు విద్యుత్ షాక్ తగిలి చనిపోగా అదేరోజు పోస్ట్మార్టం నిమిత్తం మృతదేహాన్ని మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు.వీరికి కూడా సేమ్ అదే సీన్ రిపీట్ కావడంతో డబ్బులు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించగా ఇస్తేనే చేస్తాం లేకపోతే చేయమని డాక్టర్ భీష్మించుకున్నారు. దీంతో సదరు కుటుంబ సభ్యులు మంత్రి పీఏతో ఫోన్ చేస్తే అది కూడా మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో వస్తే సాయంత్రం 4 గంటలకు పోస్ట్ మార్టం చేసినట్లు బంధువులు తెలిపారు.

### పోలీసుల ముప్పతిప్పలు..!

కాటారం సబ్ డివిజన్ మండలాల పరిధిలో ఏదైనా అనాథ వ్యక్తులు మరణించినట్లయితే పోలీసులు పడే తిప్పలు అంతా ఇంతా కాదు.చట్టాన్ని కాపాడే ప్రయత్నం లో అన్నీ తామై ఎంత శ్రమించిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రం ఏ మాత్రం గౌరవం దక్కదని పోలీస్ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనాథ మృతదేహాలకు పోస్ట్ మార్టం చేపించడం కోసం సొంత జేబుల్లో నుండీ డబ్బులు ఇస్తే కాని పోస్ట్ మార్టం చేయని పరిస్థితులు ఉన్నాయంటూ తమ ఉన్నతాధికారుల ముందు వాపోతున్నట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనా మహాదేవపూర్ సామాజిక వైద్య శాలలో వైద్యులు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వస్తుండగా ఉన్నతాధికారులు మాత్రం మిన్నకుండి పోతున్న తీరు ప్రశ్నార్థకమవుతుంది.

# నిజాయితీ నా ఆయుధం..: ఎంపీ ఈటల

### కుట్రలు, అవమానాలు నన్ను కుంగదీయలేవు



అక్షరదర్బార్, హైదరాబాద్ :"రాజకీయాల్లో అవమానాలు సహజం.. కుట్రలు మమ్మల్ని వెనక్కి నెట్టలేవు. మేము నేరుగా ఎదుర్కొంటాం. కడుపులో కత్తులు పెట్టుకుని, కపట రాజకీయం చేయడం మాకు చేతకాదు" అంటూ బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఘాటుగా స్పందించారు. శామీర్‌పేటలో శుక్రవారం జరిగిన హుజూరాబాద్ నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "హుజూరాబాద్ అనేక ఉద్యమాల, త్యాగాల, ప్రజా గౌరవ పోరాటాల కేంద్రం. ఇక్కడి ప్రతి అడుగూ ఓ చరిత్ర" అని పేర్కొన్నారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని, బీఆర్ఎస్ నుంచి బయటకు రావడానికి అనేక కారణాలున్నాయని, ఆ పార్టీలో 2021 నుంచి నరకం అనుభవించానని వ్యాఖ్యానించారు. ''మనమేం వదిలి రావడం కాదు.. వారు వెళ్లగొట్టారు. నిజాయితీగా పనిచేయడమే నాకు తెలుసు. ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదు. నేను అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా హుజూరాబాద్ అభివృద్ధికి కృషి చేశాను'' అని ఈటల అన్నారు. ''గతంలో సీఎం కేసీఆర్ నాపై కుట్రలు పన్నాడు. ఇప్పుడేమో సీఎం రేవంత్‌రెడ్డి అదే పంథాలో నడుస్తున్నాడు. వారు నన్ను ఒంటరిగా చేయాలనుకున్నారు. కానీ ప్రజలు నన్ను ఒంటరిగా వదలరు. హుజూరాబాద్‌లో జరిగిన ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవమే గెలిచింది. నేను సీఎం ముందే స్పష్టంగా నా అభిప్రాయాలు చెప్పాను. నాకు స్ట్రీట్ ఫైట్ తెలియదు.. స్ట్రయిట్ ఫైట్ తప్ప. పైకి ఒక్క మాట.. లోపల మరో మాట చెప్పే వారు కాదు మేము. రాజకీయం ఓ ధైర్యవంతుల రంగం. దాన్ని మేం సూటిగా ఎదుర్కొంటాం.'' అని ఈటల స్పష్టం చేశారు.- పార్టీ మారినా విధేయతే మారలేదు..''ఏ పార్టీలో ఉన్నా.. ఆ పార్టీకి అంకితభావంతో పనిచేస్తా. వ్యక్తుల ఎదుగుదలతోనే పార్టీ బలపడుతుంది. కార్యకర్తల ఆకాంక్షలే మా మార్గదర్శకాలు. నా అనుభవాన్ని పార్టీకి ఉపయోగపడేలా చేస్తా. నేను పదవుల పట్ల మోజుతో ఉండే మనిషిని కాదు. నిస్సహాయుడిని కూడా కాదు. కార్యకర్తలు కుంగిపోవద్దు. వారిని గెలిపించేందుకు మద్దతుగా నిలవడమే నా బాధ్యత. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామానికి వెళ్లి పోరాడాను. అక్కడి ప్రతి వార్డు సభ్యుడిని గెలిపించేందుకు కృషి చేస్తాను'' అని తెలిపారు. ''రాజకీయాల్లోనే కాదు.. అన్ని రంగాల్లోనూ కోవర్టులు ఉంటారు. వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. చరిత్రకు భయపడేవాడు కాదిని నేను. ప్రజల చరిత్రే నన్ను ఆదరిస్తుంది. ప్రజల నమ్మకానికి నెరపడేలా పనిచేస్తా. హుజూరాబాద్ ప్రజలు ఎప్పుడూ నన్ను మోసం చేయరు. వారి చైతన్యం విశేషం. నేను మీ వెంటే ఉంటా.. మీ విజయానికి అండగా నిలుస్తా'' అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.